సంపుటి : 10
సంచిక : 02
సోమవారం
28 సెప్టెంబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-
E-PAPER

# విశ్వం వాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE






Contact For Ads:
7579339999





**దిల్లీ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగ్రవాదం చేసే గాయాలకు భారత్ ఎలాంటి నిర్ణయాత్మక స్పందన చూపిస్తుందనేది ఇప్పటికే రుజువు చేశామని, మన విధానం ఎలా ఉంటుందో చెప్పేందుకు ఉదాహరణగా నిలిచామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత పదేళ్లలో బాలాకోట్ గగనతల దాడుల నుంచి ఆపరేషన్ సిందూర్ వరకు స్పష్టమైన సందేశాన్ని పలుమార్లు పంపించామని చెప్పారు. సరిగ్గా పదేళ్ల క్రితం.. 2016 సెప్టెంబరు 28, 29 తేదీల్లో పాక్‌లోని ఉగ్రవాద తండాలపై మన సైన్యం వీరోచితంగా విరుచుకుపడి ముష్కరులను మట్టుబెట్టిన సందర్భాన్ని ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన గుర్తు చేసుకున్నారు. ఉగ్రవాద దాడులతో దీర్ఘకాలం దేశంపడ్డ వేదనకు మెరుపు దాడులతో సరికొత్త స్పందనను చూపించామని చెప్పారు.

**డ్రగ్స్ నిర్మూలనలో పాలు పంచుకోండి**

మాదక ద్రవ్యాల నిర్మూలన ఉద్యమంలో యువత పాలుపంచుకుని ఆ మహమ్మారిని తుద ముట్టించాలని మోదీ పిలుపునిచ్చారు. "ఇటీవల లక్షల మంది యువతీ యువకులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిన బూనారు. ఈ సందేశాన్ని అందరికీ వ్యాప్తి చేసే బాధ్యతను తీసుకున్నారు. 'మాదకద్రవ్య రహిత యువజన ఉద్యమం' 100 వారాలు కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా వేలాది ప్రతిజ్ఞలు, అవగాహన కార్యక్రమాలు జరిగాయి. మన యువత ఈ సందేశాన్ని వారి సొంత భాషలో, వారి సొంత పద్ధతిలో వ్యాప్తి చేస్తున్నారు. 'మన్ కీ బాత్'లో ఇచ్చిన పిలుపునకు వేల మంది యువత స్పందించి, ముందుకు రావడం సంతోషంగా ఉంది" అని ప్రధాని తెలిపారు. ఆదివారంనాటి కార్యక్రమాన్ని ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్‌లో 40వేల మంది ఆలకించి ప్రపంచ రికార్డు సృష్టించారని మిగతా .. 2లో..

---

ఆరో తరం యుద్ధ విమానం కోసం

## భారత్ కసరత్తు

రాజ్‌నాథ్ సింగ్



**దిల్లీ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** అధునాతన ఆరోతరం యుద్ధ విమానం దిశగా భారత్ కసరత్తు మొదలు పెట్టినట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దీని సాధన దిశగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ మొక్కవోని పట్టుదలతో వాటిని అధిగమిస్తామన్నారు. వచ్చే రెండు మిగతా .. 2లో..

---

కెనడాతో సంబంధాలు

## మరింత ఉన్నతస్థాయికి

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్



**ఐరాస, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** కెనడాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు భారత విదేశీ వ్యవహారాల మిగతా .. 2లో..

---

కాళేశ్వరం మోటార్లను

## నిరంతరాయంగా నడిపించాలి

మాజీ మంత్రి హరీశ్‌రావు



**సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం మోటార్లను ఎనిమిది గంటలు నడిపి..16 గంటలు బంద్ పెడుతోందని, దీనివల్ల యంత్రాలు పాడవుతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మోటార్లు నిరంతరాయంగా నడిపించాలని ఆయన కోరారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మిగతా .. 2లో..

---

భద్రాచలం వద్ద

## గోదావరి ఉద్ధృతి

- పరీవాహక ప్రాంతాలకు హెచ్చరిక
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాజ్‌వేలు దాటవద్దని హెచ్చరిక



**భద్రాచలం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద ప్రవాహంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం మిగతా .. 2లో..

---

ఈ నెల 29న

## 'పల్లె పండుగ 3.0'

నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన
గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు



**అమరావతి, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల మిగతా .. 2లో..

---

## పర్యాటకాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం

రాజమహేంద్రవరంలో అంగరంగ వైభవంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుక నిర్వహణలో మంత్రి కందుల దుర్గేష్




**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** పర్యాటకాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని మంజీరా హోటల్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పర్యాటక రంగ అభివృద్ధిపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర ఏళ్లలో చేపట్టిన పర్యాటకరంగ అభివృద్ధిని, రాబోయే మూడేళ్లలో చేపట్టబోయే ప్రణాళికలను సవివరంగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించడంతో భారీగా ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారు. తద్వారా కేవలం రెండున్నర ఏళ్ల కాలంలోనే 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం శుభపరిణామం. పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం 'నూతన పర్యాటక పాలసీ (2024-29)', ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ పాలసీ, కారవాన్ టూరిజం, హోంస్టే, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పాలసీ తదితర అనుబంధ పాలసీలను ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఉన్న వనరులను అందుబాటులోకి తేవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను మిగతా .. 2లో..

---

అక్టోబర్ 12 నుంచి 20 వరకు

## శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండోసారి బ్రహ్మోత్సవాల నిర్వహణ
అక్టోబర్ 16న గరుడ వాహనం, 19న స్వర్ణరథం, 20న చక్రస్నానం
ధ్వజారోహణం, ధ్వజావరోహణం లేకుండా జరగనున్న ఉత్సవాలు
వాహన సేవల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసిన టీటీడీ



**తిరుమల, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు మిగతా .. 2లో..

---

## జాతీయస్థాయిలో మెరిసిన ఏపీ..

అధికారులను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** డిజిటల్ పాలన, సాంకేతిక ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాలను మిగతా .. 2లో..

---

## రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లపై ఆహార భద్రతాధికారుల దాడులు

నిబంధనల ఉల్లంఘన కారణంగా 25 హోటళ్ల మూసివేత - మొత్తం 66 సంస్థల్లో తనిఖీలు, 30 చోట్ల కేసులు నమోదు
మరో 45 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ - లోపాలు సరిదిద్దుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు



**అమరావతి, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా విభాగం అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడటంతో 25 సంస్థలను తక్షణమే మూసివేయించారు. రాష్ట్రంలోని మిగతా .. 2లో..

---

8 వేల ఎకరాలపై

## శ్వేతపత్రం విడుదల చేయాలి

సిరిసిల్ల భూములపై సీఎంవి నిరాధార ఆరోపణలు
అన్నివర్గాల ప్రశ్నలకు రేవంత్ సమాధానమివ్వాలి : కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** సిరిసిల్లలో భారాస నాయకులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన నిరాధార ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈనెల 30న సిరిసిల్లకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో.. ప్రజలు అడుగుతున్న పలు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని పేర్కొంటూ ఆదివారం కేటీఆర్ పలు ప్రశ్నలతో కూడిన బహిరంగలేఖ విడుదల చేశారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు పూర్తయిన తర్వాత తొలిసారిగా సిరిసిల్లకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం. అయితే ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్లకు వస్తున్నందున రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలు కాకుండా మిగతా .. 2లో..

---

విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన

## ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత

ధర్నా చౌక్‌కు వెళ్లకుండా ఉద్యోగులను అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్ట్
ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి హామీ
రాజకీయ లబ్ధి కోసమే కొందరు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ
లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఉద్యోగుల స్పష్టీకరణ



**విజయవాడ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడలో చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగులను పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా చౌక్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై ప్రభుత్వం స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చింది. ఆదివారం ఉదయం, రాష్ట్ర నలుమూలల నుంచి సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో విజయవాడలోని గాంధీ నగర్ ధర్నా చౌక్‌కు మిగతా .. 2లో..




(మొదటిపేజీ తరువాయి)

## మన సత్తాను ప్రపంచానికి చాటాం

భాజపా నేత తరుణ్ చుగ్ వెల్లడించారు.

**ఏపీ యువతకు అభినందన**

ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో యువత పురాతన మెట్ల బావులను శుభ్రం చేసి పునరుద్ధరిస్తుండడం, ప్రతిజ్ఞలు చేయడం వంటి వాటిని మోదీ అభినందించారు. దానికి సంబంధించిన చిత్రాలను ప్రదర్శించారు. ఒక చిత్రంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి ఉన్నారు. ముంబయిలో బీచ్‌ల పరిశుభ్రత, దిల్లీలో వ్యర్థాల సేకరణ, బెంగాల్‌లో మార్కెట్ ప్రదేశాల నుంచి చెత్తను తొలగిస్తుండటం వంటివి ప్రస్తావించారు.

## ఆరో తరం యుద్ధ విమానం కోసం భారత్ కసరత్తు

దశాబ్దాల్లో యుద్ధరీతులను దృష్టిలో పెట్టుకొని భారత్ తన సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంటోందని తెలిపారు. ఇదే సమయంలో ఆయన పాకిస్థాన్‌కు పరోక్ష హెచ్చరిక చేశారు. “ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా కొనసాగించినంత కాలం పొరుగు దేశంపై అన్ని రకాల దాడులను చేసే హక్కును భారత్ కలిగి ఉంటుంది” అని ఒక టీవీ ఛానల్ నిర్వహించిన సదస్సులో పేర్కొన్నారు. నేడు మనం ఐదోతరం యుద్ధశకంలో ఉన్నామని రాజ్‌నాథ్ చెప్పారు. “ఇందులో నేల, నీరు, వాయు, సైబర్, అంతరిక్ష, మానవ మేధ యుద్ధ క్షేత్రాలుగా మారాయి. భౌగోళిక రాజకీయ ఘర్షణల్లో సరఫరా వ్యవస్థలు కూడా ఒక కొత్త యుద్ధరంగంగా రూపాంతరం చెందాయి. డ్రోన్లు, కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటమ్, హైపర్‌సోనిక్ వంటివి రక్షణ రంగం మొత్తంలో సమూల మార్పులను తెస్తున్నాయి” అని పేర్కొన్నారు. నేటి యుద్ధం.. సైనికుల మధ్య జరిగేది కాదని చెప్పారు. అందులో ఎలక్ట్రానిక్ యుద్ధరీతులు, సమాచార యుద్ధం, ఏఐ, డ్రోన్లు, స్వయంప్రతిపత్తి వ్యవస్థలు, అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించే ఆయుధాలు ఉన్నాయని తెలిపారు. సాంకేతికంగా ముందున్న దేశాలే యుద్ధరంగంలో పైచేయి సాధిస్తాయని చెప్పారు. 2013-14లో రూ.686 కోట్లుగా ఉన్న భారత ఆయుధ ఎగుమతులు.. 2025-26 నాటికి రూ.38,424 కోట్లకు చేరాయని చెప్పారు. 2029 నాటికి వాటిని రూ.50వేల కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.

## మరింత ఉన్నతస్థాయికి

శాఖ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్య సమితి(ఐరాస) సాధారణ సభ సమావేశాల సందర్భంగా కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్‌తో భేటీ అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. “అనితా ఆనంద్‌తో చర్చలు ఫలప్రదంగా సాగాయి. ఇరు దేశాల సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఈ భేటీ దోహదపడుతుంది” అని జైశంకర్ పేర్కొన్నారు. కెనడా పౌరుడు నిజ్జర్ హత్య కేసు వ్యవహారంలో భారత్ ఏజెంట్లకు సంబంధం ఉండొచ్చని 2023లో అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీన్ని భారత ప్రభుత్వం ఖండించింది. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇటీవల ఐరాస సమావేశాల్లో ప్రసంగించిన కెనడా ప్రధాని మార్క్ కార్నీ.. భారత్‌తో మా వాణిజ్య చర్చలు మంచి పురోగతి సాధిస్తున్నాయని.. భద్రత, వాణిజ్యం, ఆర్థిక రంగాల్లో అత్యంత కీలకమైన బంధం భారత్- కెనడాలది అని పేర్కొన్నారు. భారత ప్రధాని త్వరలో కెనడాలో పర్యటించనున్నారని కార్నీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్‌తో జైశంకర్ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

**భారత్, చైనాలతో ఆర్థిక పునరుద్ధరణకు చర్యలు: కెనడా**

ఇదిలా ఉంటే.. భారత్, చైనా వంటి పెద్ద దేశాలతో ఆర్థిక భాగస్వామ్యాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు ఐరాస సర్వప్రతినిధి సభ సమావేశాల సందర్భంగా కెనడా ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ ఐరాస సమావేశాల్లో మాట్లాడారు. ఇండో-పసిఫిక్, గల్ఫ్ ప్రాంతం, లాటిన్ అమెరికాతో సంబంధాల బలోపేతంపై దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. భారత్, చైనాలతో ఆర్థిక భాగస్వామ్యాలను పునరుద్ధరించడం ఇందులో భాగమేనని అనిత పేర్కొన్నారు.

## నిరంతరాయంగా నడిపించాలి

మండలం చంద్లాపూర్‌లోని రంగనాయక్‌సాగర్ ప్రాజెక్టులో జలకళను ఆదివారం ఆయన పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సిద్దిపేట పట్టణంలో కేసీఆర్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 60 రోజుల పాటు సిద్దిపేటలోని తన నివాసంలో ఉద్యోగ అభ్యర్థులందరికీ మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ..రంగనాయకసాగర్‌ను పూర్తిస్థాయిలో నింపి రైతుల పంటపొలాలకు సాగునీరు అందించాలన్నారు. ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా నర్మెట్టలోని ఆయిల్‌పామ్ పరిశ్రమకు నీటి కొరత తీరిందన్నారు. రాబోయే యాసంగికి సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పి మోసం చేసిందని హరీశ్‌రావు విమర్శించారు. కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశామని అసెంబ్లీలో వారే అంగీకరించారని పేర్కొన్నారు. హరీశ్‌రావు వెంట భారాస స్థానిక నాయకులున్నారు.

## భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి

బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి 8 నుంచి 9 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. కూనవరం వద్ద 14.8 మీటర్లు, పోలవరం వద్ద 9.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.61 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. వరద గరిష్ఠ స్థాయికి చేరిన అనంతరం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. వరద ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల నిమిత్తం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు, కాజ్‌వేల వద్ద ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

## ‘పల్లె పండుగ 3.0’

నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. “ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి ‘పల్లె పండుగ 3.0’ను విజయవంతం చేయాలి” అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పర్యాటకాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం

వినియోగిస్తున్నాం. ‘ఎక్స్ ప్లర్జర్’ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో పర్యాటక ప్రాంతాల విశిష్టతను 130 భాషల్లో, 100కు పైగా పర్యాటక ప్రాంతాల విశిష్టత సులభంగా తెలిసేలా చర్యలు చేపట్టాం. పారిశ్రామిక రంగం తర్వాత అత్యధిక ఉపాధి కల్పించేది పర్యాటక రంగమే. చదువుకున్న వారికే కాకుండా, చదువుకోని స్థానికులకు, టూరిస్ట్ గైడ్లు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి. ఉపాధిని కల్పించే ఇన్వెస్టర్లకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇస్తోందని, యువత తమ భవిష్యత్తు కోసం పర్యాటక రంగాన్ని ఎంచుకోవాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. భారతదేశంలో ఉన్న ప్రదేశాలన్నీ ఏపీలోనే ఉన్నాయని, ఏపీని చూస్తే భారతదేశం అంతటినీ చూసినట్టేనని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం, పంచారామాలు, జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, తిరుమల, శ్రీశైలం, సింహాచలం వంటి పుణ్యక్షేత్రాలతో పాటు అరకు, బోర్రా గుహలు, బెలూన్ గుహలు, మారేడుమిల్లి, లంబసింగి, గండికోట వంటి ప్రకృతి సౌందర్య ప్రదేశాలు ఎకో టూరిజానికి పెద్దపీట వేస్తున్నాయన్నారు. ప్రముఖ నటుడు రజనీకాంత్ సైతం తన సినిమాలో ఒక షాట్‌ను మారేడుమిల్లి దగ్గర తీయాలని చెప్పిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఏపీకి సొంతమైన అరకు కాఫీ ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించిన వైనం, మారేడుమిల్లి బాంబో చికెన్, ఆయుర్వేదం, యోగ, ప్రకృతి వైద్యం ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. ఇప్పటివరకు 21 వస్తువులకు జి.ఐ. ట్యాగ్ కల్పించాం.

**గోదావరి పుష్కరాలు - 2027 కు పర్యాటక శాఖ ద్వారా కర్టెన్ రైజర్ కార్యక్రమం**

2027లో జరగబోయే గోదావరి పుష్కరాలకు ఇది కర్టెన్ రైజర్ కార్యక్రమం అని పేర్కొంటూ ‘గోదావరి పిలుస్తోంది - ది గోదావరి కాల్స్’ పేరుతో మంత్రి దుర్గేష్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కుంభమేళా తరహాలో పుష్కరాలను నిర్వహించి, గోదావరి పుష్కరాలు జరిగే ఆరు జిల్లాల్లో విస్తృత ప్రచారం కల్పిస్తామని, ఆంధ్ర వంటకాలను ప్రపంచానికి పరిచయం చేస్తామని చెప్పారు. అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా హేవలాక్ వంతెన పుష్కర్ ఘాట్ అభివృద్ధి, కడియం నర్సరీలు, నిడదవోలు, శెట్టిపేట, కోట సత్తెమ్మ దేవాలయాల అభివృద్ధిని చేపడుతున్నాం. బ్రిడ్జ్ లంకలో టెంట్ సిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి 8 పర్యాటక ప్రాజెక్టుల ద్వారా రూ.428 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు డబుల్ డెక్కర్ బస్సుల్లో పర్యటించి గోదావరి ప్రాంతాలపై రూపొందించిన వీడియోలను విశ్వవ్యాప్తం చేస్తున్నామని తెలిపారు. జిడిపిలో పర్యాటక రంగం ద్వారా అత్యధిక వాటా సాధించడమే లక్ష్యంగా అటవీ, ఇరిగేషన్, ఆర్‌డబి, ఎండోమెంట్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు వక్తలు పర్యాటకాభివృద్ధికి మంత్రి దుర్గేష్ చేస్తున్న కృషిని అభినందించారు.. అదే విధంగా హోటల్స్ అసోసియేషన్, ట్రావెల్స్ ఆపరేటర్స్, ఏపీ ఛాంబర్స్ పర్యాటక అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పర్యాటక,సాంస్కృతిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్. రావత్, టూరిజం ఎండీ పట్టాన్ శెట్టి రవి సుభాష్, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి (ఈ సందర్భంగా ఈమె పనితీరును మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు). కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, రాజమహేంద్రవరం మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా, సబ్ కలెక్టర్ ఆదిత్య శర్మ, ఏపీ ఛాంబర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కర్ రావు, ఏపీ ట్రావెల్స్ ఆపరేటర్స్ ప్రెసిడెంట్ విజయ్ మోహన్, హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.వి. స్వామి, టూరిజం డైరెక్టర్లు వాసురెడ్డి రాంబాబు, గంటా స్వరూప, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, పర్యాటక రంగ ప్రతినిధులు, నిపుణులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పర్యాటక రంగానికి సంబంధించిన ఏవీ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు అతిథులు అవార్డులు ప్రదానం చేసి అభినందించారు.

## శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

విడుదల చేశారు. ఇటీవలే టీటీడీ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దసరా బ్రహ్మోత్సవాలకు సన్నద్ధమవుతోంది. చాంద్రమానం ప్రకారం ప్రతి మూడేళ్లకోసారి వచ్చే అధికమాసం కారణంగా ఈ ఏడాది స్వామివారికి రెండోసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కన్యామాసంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగగా, దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఆశ్వయుజ మాసంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయతీ. ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు ప్రతిరోజూ ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 16న అత్యంత కీలకమైన గరుడ వాహన సేవ, అక్టోబరు 19న స్వర్ణరథం, అక్టోబరు 20న చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. సాధారణంగా ఉదయం వాహన సేవలు 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి సేవలు 7 నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. అయితే, గరుడ వాహన సేవ మాత్రం అక్టోబరు 16న సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11:30 గంటల వరకు కన్నుల పండువగా జరగనుంది.

**నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహన సేవల పూర్తి షెడ్యూల్:**

అక్టోబరు 11: అంకురార్పణం (రాత్రి 7 నుంచి 9 గంటల వరకు)

అక్టోబరు 12: బంగారు తిరుచ్చి ఉత్సవం (ఉదయం 9 గంటలకు), పెద్దశేష వాహనం (రాత్రి 7 గంటలకు)

అక్టోబరు 13: చిన్నశేష వాహనం (ఉదయం 8 గంటలకు), హంస వాహనం (రాత్రి 7 గంటలకు)

అక్టోబరు 14: సింహ వాహనం (ఉదయం 8 గంటలకు), ముత్యపుపందిరి వాహనం (రాత్రి 7 గంటలకు)

అక్టోబరు 15: కల్పవృక్ష వాహనం (ఉదయం 8 గంటలకు), సర్వభూపాల వాహనం (రాత్రి 7 గంటలకు)

అక్టోబరు 16: మోహినీ అవతారం (ఉదయం 8 గంటలకు), గరుడ వాహనం (సాయంత్రం 6:30 గంటలకు)

అక్టోబరు 17: హనుమంత వాహనం (ఉదయం 8 గంటలకు), పుష్పక విమానం (సాయంత్రం 4 గంటలకు), గజ వాహనం (రాత్రి 7 గంటలకు)

అక్టోబరు 18: సూర్యప్రభ వాహనం (ఉదయం 8 గంటలకు), చంద్రప్రభ వాహనం (రాత్రి 7 గంటలకు)

అక్టోబరు 19: స్వర్ణరథం (ఉదయం 7 గంటలకు), అశ్వ వాహనం (రాత్రి 7 గంటలకు)

అక్టోబరు 20: చక్రస్నానం (ఉదయం 6 గంటలకు)

అక్టోబరు 20వ తేదీ ఉదయం జరిగే చక్రస్నానంతో ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

## జాతీయస్థాయిలో మెరిసిన ఏపీ..

సాధించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ (ఏపీడీసీ), సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి చేపట్టిన డిజిటల్, సోషల్ మీడియా ప్రచారం, అవగాహన కార్యక్రమానికి గాను ఏపీడీసీకి గోల్డ్ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిమిత సంఖ్యలో ప్రకటించిన గోల్డ్ అవార్డులలో ఒకటి మన రాష్ట్రానికి దక్కడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. ఈ గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంలో ఎంత ముందుందో చాటుతోందని అన్నారు. అదేవిధంగా, మీడియా అక్రిడిటేషన్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం సమాచార, పౌర సంబంధాల శాఖకు సిల్వర్ అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా ఇచ్చిన 30 సిల్వర్ అవార్డుల్లో ఏపీకి ఒకటి దక్కడం హర్షణీయమని చంద్రబాబు తెలిపారు. సాంకేతిక ఆధారిత పాలన, డిజిటల్ ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న పురోగతికి ఈ జాతీయ స్థాయి గుర్తింపు ఒక నిదర్శనమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ విజయం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణమని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను ప్రోత్సహించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించడంలో టెక్నాలజీ పాత్రను ఆయన ఈ సందర్భంగా మరోసారి నొక్కి చెప్పారు.

## రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లపై ఆహార భద్రతాధికారుల దాడులు

28 జిల్లాల్లో ఏకకాలంలో 66 హోటళ్లు, ఇతర ఆహార విక్రయశాలల్లో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల వివరాలతో కూడిన నివేదికను వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు అధికారులు సమర్పించారు. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, ఆహార భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్ సి. అరుణ్ బాబు పర్యవేక్షణలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్ నేతృత్వంలోని బృందాల్లో 40 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, 13 మంది అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు పాల్గొన్నారు. నిబంధనలు పాటించని కారణంగా మూసివేసిన వాటిలో అనకాపల్లిలోని ఓ ధాబా, నెల్లూరు జొన్నవాడ రోడ్డులోని మరో ధాబా, నెల్లూరు ట్రంక్ రోడ్డులోని ఓ హోటల్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని టిఫిన్ సెంటర్, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ భోజనశాల ఉన్నాయి. వీటితో పాటు, స్వల్ప ఉల్లంఘనలు గుర్తించిన మరో 45 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వివిధ రకాల నిబంధనల ఉల్లంఘనల కింద మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మూసివేసిన హోటళ్ల యాజమాన్యాలు ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేసుకోవాలని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాతే తిరిగి తెరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## శ్వేతపత్రం విడుదల చేయాలి

ప్రజల సమస్యలకు సమాధానం చెప్పాలి. 2014 నుంచి 2023 డిసెంబరు వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూమి మాత్రమే పంపిణీ జరిగింది. అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో కేవలం 204 ఎకరాలు మాత్రమే పంపిణీ చేశాం. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రైతుల అభ్యర్థనల మేరకు, అర్హత ప్రకారం రికార్డులు సవరించాం. మరి 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? అందులో 2,400 ఎకరాలు ఏ భూమి? ఏ మండలం? ఏ గ్రామం? ఏ సర్వే నంబరు? ఎవరి పేరుపై ఉంది? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలి. ఆరోపణలు రుజువు చేయలేకపోతే.. సిరిసిల్ల ప్రజలకు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. నేతన్నల రూ.60 కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? రైతుబంధు బకాయిలు ఎప్పుడిస్తారు? సిరిసిల్లకు అదనంగా ఎన్ని టన్నుల మార్కెట్ గోదాములను మంజూరు చేస్తారు? మల్కపేట నుంచి అప్పర్ మానేరు వరకు నీరు ఎప్పుడు ఇస్తారు? జిల్లాలో చెరువుల అభివృద్ధికి, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ఎన్ని కోట్లు కేటాయిస్తారు? సిరిసిల్లలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఎన్ని కోట్లు మంజూరు చేస్తారు? మొత్తంగా సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి” అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత

చేరుకున్నారు. ఏడేళ్లుగా సచివాలయ సిబ్బందిగా పనిచేస్తున్నా, ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు, సౌకర్యాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ధర్నా చౌక్‌కు చేరుకోకముందే పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నిరసనకారులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని పలువురు ఉద్యోగులు ధర్నా చౌక్‌కు చేరుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రభుత్వ వైఖరికి, పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా ఉద్యోగులు నినాదాలు చేశారు.

**ఉద్యోగుల ఆందోళనపై మంత్రి స్పందన**

సచివాలయ ఉద్యోగుల ఆందోళనపై మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పందించారు. ఉద్యోగుల సంక్షేమం విషయంలో సంకీర్ణ ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు. సిబ్బంది రెగ్యులరైజేషన్, వారికి కల్పించాల్సిన సౌకర్యాల విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గతంలో జరగాల్సిన రెగ్యులరైజేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. త్వరలో కొత్త పీఆర్సీ కమిషన్ వేయబోతున్నామని తీపి కబురు చెప్పారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. వారి డిమాండ్ మేరకు నోషనల్ ఇంక్రిమెంట్ల దస్త్రం ఆర్థిక శాఖ పరిశీలనకు పంపామని వెల్లడించారు. అయితే, కొందరు వ్యక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆందోళన ముసుగులో సంఘ విద్రోహ శక్తులు చొరబడి హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన లిఖితపూర్వక హామీ లభించేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ హామీలు, ఉద్యోగుల డిమాండ్ల నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# ఎడిటర్ వాయిస్

## ఫోన్ టార్చ్‌లైట్లతో ఉద్యోగుల భారీ నిరసన!

ఏపీలో కొత్త ఉద్యోగ వ్యవస్థగా గ్రామ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి వైసీపీ ప్రభుత్వం 2019లో లక్షా ముప్పై వేల మందితో భారీ నియామకాలను చేపట్టింది. వారికి జాబ్ చార్ట్ అన్నది అప్పట్లోనే ఖరారు చేయలేదని విమర్శలు ఉన్నాయి. కేవలం పౌర సేవల కోసమే ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లుగా ప్రచారంలో ఉంది. అయితే ఏడేళ్ళుగా ఈ ఉద్యోగులు అంతా త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించ బడడం లేదన్న తీవ్ర అసంతృప్తి వారిలో ఉంది. అదే విధంగా అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల కంటే ఒక మెట్టు పైన ఉన్నారు, అదే సమయంలో పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కాలేకపోతున్నారు. దాంతో ఇన్నాళ్ళుగా ఉన్న అసంతృప్తి ఒక్కసారిగా పెల్లుబుకింది. దాంతో విజయవాడ వేదికగా ఏపీలోని మొత్తం వార్డు గ్రామ సచివాలయ ఉద్యోగులు భారీ నిరసనలు చేపట్టారు. పోలీసుల నిర్బంధనాల మధ్యనే రోజంతా సాగిన ఈ నిరసనలు ఏపీని ఆకర్షించాయి.

**వుయ్ వాంట్ జస్టిస్ :** అదే సమయంలో వియ్ వాంట్ జస్టిస్ అంటూ సచివాలయ ఉద్యోగులు అంతా పొద్దుపోయినా నిరసనలు చేపట్టడం విశేషం. ఏకంగా ఉద్యోగులు సెల్‌ఫోన్ టార్చ్‌లైట్లు ఆన్ చేసి మరీ ఆ వెలుగులోనే ఆందోళన నిర్వహించారు. అంతే కాదు తమ డిమాండ్లు మొత్తం నెరవేరేవరకూ తాము పోరాటం కొనసాగిస్తామని కూడా స్పష్టం చేస్తున్నారు. తమతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు అని కనీసంగా కూడా అవకాశాలు పదోన్నతులు లేవని వాపోతున్నారు. సెలవులు పండుగలు కూడా తమకు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కూడా పీఆర్సీ అమలు చేయాలని పదోన్నతులు కల్పించాలని విధి విధానాలను స్పష్టంగా ఖరారు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విధంగా విజయవాడలో ఏకంగా పదకొండు గంటల పాటు ఉద్యోగుల ధర్నా సాగింది. మరో వైపు విజయవాడలో ఆందోళనలో పాల్గొన్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు వారిపై కేసులు పెట్టొద్దని సచివాలయ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. అలాగే ఇప్పటిదాకా ఉద్యోగుల మీద విధించిన సస్పెన్షన్‌లు ఎత్తేయాలని సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు.

**ఎట్టకేలకు జూనియర్ క్యాడర్ :** ఏడేళ్ళ సర్వీసు, విలువైన కాలం అంతా గడిపిన తరువాత భారీ ఉద్యమం నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులకు ఎట్టకేలకు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కి పదోన్నతి లభించింది. ఇప్పటిదాకా ఈ క్యాడర్ కి సైతం దూరంగా వారు ఉండిపోయారని అంటున్నారు. గతంలోనే ఈ ప్రమోషన్లు ఇస్తే ఇపుడు సీనియర్ అసిస్టెంట్ కూడా దాటి మరింత ముందుకు తమ కెరీర్ సాగేదని అంటున్నారు. జీతాలు కూడా కేవలం పాతిక ముప్పయి వేలుగానే ఉండడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జాబ్ చార్ట్ తో పాటు తమ వేతనాలను సవరించాలని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమను కూడా ట్రీట్ చేస్తూ అన్ని సదుపాయాలు వర్తింపచేయాలని వార్డు గ్రామ సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు.

**నెరవేరేనా :** ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కొలువులు అయితే తక్కువగానే ఉన్నాయి. ఇపుడు 800 పై చిలుకు పోస్టులను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ గా కొత్తగా సృష్టించి అందులో అర్హత కలిగిన సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు దాదాపుగా ఆరు లక్షల మంది ఉన్నారు. ఇక ఏపీలో వివిధ ప్రభుత్వ వివిధ శాఖలు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య అధికారిక లెక్కల ప్రకారం సుమారు 2.40 లక్షల నుండి 3.5 లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఇపుడు సచివాలయ ఉద్యోగులు మరో లక్షా ముప్పయి వేల మంది దాకా ఉన్నారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా తమ సేవలను క్రమబద్ధీకరించమంటున్నారు. సచివాలయ ఉద్యోగులు కూడా వారి కంటే కాస్తా ఒక మెట్టు పైన ఉన్నప్పటికీ తమకు ఏ రకమైన సదుపాయాలు లేవని వాపోతున్నారు. దీంతో ఏపీలో ప్రభుత్వ శాఖలలో ఖాళీలు ఎన్ని ఉన్నాయి, అవసరాలు ఎంత ఇలాంటి విషయాల మీద మరో మారు కూలంకషంగా చర్చకు ఈ పరిణామాలు తావిస్తున్నాయి.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## చెరువులో ఇద్దరు యువకుల గల్లంతు

### మరో రెండు ఘటనల్లో ఇద్దరి దుర్మరణం - నిమజ్జనాల సందర్భంగా పలుచోట్ల అపశ్రుతులు



**మిరుదొడ్డి, విశ్వం వాయిస్ న్యూస్ :** వినాయక నిమజ్జనాల సందర్భంగా పలుచోట్ల అపశ్రుతులు చోటుచేసుకున్నాయి. స్నానానికి చెరువులో దిగిన ఇద్దరు యువకులు గల్లంతు కాగా, మరో రెండు ఘటనల్లో వాహనాలు ఢీకొని ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఇవీ వివరాలు... శామీర్‌పేట మండలం దేవరయాంజాల గ్రామ శివారు పరిధిలోని సేవాలాల్ తండాకు చెందిన వెంకటేశ్(18), లోకేశ్, ఈశ్వర్, దివ్య, మహేశ్, మోహిత్‌లు మేడ్చల్ చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి మినీ వ్యాన్‌లో శుక్రవారం రాత్రి బయల్దేరారు. రాత్రి 12 గంటల సమయంలో కండ్లకోయలోని ఓ పెట్రోల్ బంక్ వద్ద వీరి వాహనాన్ని ఆపి.. విగ్రహాన్ని తాళ్లతో కదలకుండా కట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ లారీ.. వీరి వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో వెంకటేశ్ మృతి చెందగా.. దివ్యకు తీవ్రగాయాలయ్యాయి. మిగిలిన వారు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు.

**లారీపై నుంచి పడి వ్యాపారి...**

హైదరాబాద్ కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధి చాదర్‌ఘాట్ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్దకు శనివారం వేకువజామున గణేశ్ విగ్రహాన్ని లారీలో ఊరేగింపుగా తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో పైనున్న కర్ణాటకకు చెందిన దీపక్(35) అనే వ్యక్తి లారీపై నుంచి కిందపడ్డారు. ఈ క్రమంలో లారీ వెనుక టైర్ అతని తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు.

**స్నానానికని దిగి..**

సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారంలో శుక్రవారం వినాయక శోభాయాత్ర ప్రారంభించి.. శనివారం మధ్యాహ్నం పెద్దచెరువులో నిమజ్జనం పూర్తిచేశారు. ఈ క్రమంలో రమేశ్(35), నవీన్(25)లు స్నానానికని చెరువులోకి దిగగా.. ప్రమాదవశాత్తు నీటమునిగి గల్లంతయ్యారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## మణికొండలో చెడ్డీ గ్యాంగ్ కలకలం

**నెక్నాంపూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి మణికొండ(మీుఅఱనిశీఅుు) ప్రాంతంలో చెడ్డీ గ్యాంగ్ సంచారం కలకలం రేపింది. నెక్నాంపూర్‌లోని ఫ్లోటిల్లా అపార్ట్‌మెంట్ వెనుక చెరువు వైపున ఉన్న ఫెన్సింగ్‌ను కత్తిరించి.. సుమారు ఆరుగురు దొంగలు లోపలికి చొరబడ్డారు. సీ బ్లాక్‌లోని మెట్ల మార్గం ద్వారా ఓ ఫ్లాట్‌లోకి వెళ్లి విలువైన వస్తువులను అపహరించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించిన అపార్ట్‌మెంట్‌లోని ఓ వ్యక్తి వారిని ప్రశ్నించగా.. దురుసుగా ప్రవర్తించి ఆయుధాలతో దాడికి యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ.. నిందితుల కదలికలను గుర్తించే పనిలో ఉన్నారు. నెక్నాంపూర్, అల్కాపూర్ టౌన్‌షిప్ పరిసరాల్లో రాత్రి వేళ పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ఆన్‌లైన్ గేమ్‌ల్లో బాట్‌లతో లూటీ..!

### ప్రచారానికే రూ.1035 కోట్లు వెచ్చించినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడి

### గేమ్స్‌క్రాఫ్ట్ టెక్నాలజీస్‌కు చెందిన రూ.442.35 కోట్ల ఆస్తుల జప్తు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్ అక్రమాలపై డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈడీ) దర్యాప్తులో విస్మయకర అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఆటోమేటెడ్ ప్రోగ్రామ్‌లు, అల్గరిథమ్స్‌తో కూడిన ప్లేయర్ల(బాట్స్)ను రంగంలోకి దించి వినియోగదారుల సొమ్ము కొల్లగొట్టినట్లు తేలింది. అంతేకాకుండా ఆన్‌లైన్ గేమ్‌ల మార్కెటింగ్, ప్రమోషన్ కోసం ఏకంగా రూ.1035 కోట్లను వెచ్చించినట్లు వెల్లడైంది. తెలంగాణలో నమోదైన పలు కేసుల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగడంతో హవాలా దందా బహిర్గతమైంది. ఈ క్రమంలో గేమ్స్‌క్రాఫ్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకుల కుటుంబసభ్యులు, కుటుంబ ట్రస్ట్, అనుబంధ కంపెనీల షేర్‌హోల్డర్‌లకు చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, వాణిజ్య సముదాయాలు, విల్లా, ఫ్లాట్లను జప్తు చేశారు. వీటి విలువ రూ.442.35 కోట్లుంటుందని అంచనా. గత మే 7-14, జూన్ 20-21 తేదీల్లో గేమ్స్ క్రాఫ్ట్ టెక్నాలజీస్ డైరెక్టర్లు, కీలక ఉద్యోగుల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించి కీలకపత్రాల్ని స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో తాజా అటాచ్‌మెంట్లు చోటుచేసుకున్నాయి. గతంలో నిర్వహించిన అటాచ్‌మెంట్లతో కలిపి సుమారు రూ.2843 కోట్ల ఆస్తుల్ని జప్తు చేసినట్లయింది.

**10-15 శాతం ప్లాట్‌ఫాం కమీషన్**

ఈడీ దర్యాప్తులో తేలిన అంశాల మేరకు.. గేమ్స్ క్రాఫ్ట్ టెక్నాలజీస్, రమ్మీటైం టెక్నాలజీస్ కంపెనీలు ఆన్‌లైన్ రియల్‌గా మనీ గేమ్స్ కార్యకలాపాలు నిర్వహించాయి. వీరికి దేశవ్యాప్తంగా సుమారు 3 కోట్ల మంది వినియోగదారులున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో వీటి కార్యకలాపాలకు నిషేధమున్నా ఆయా రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున వినియోగదారులు గేమ్‌ల్లో పాలుపంచుకున్నారు. వినియోగదారులు డిపాజిట్ చేసిన సొమ్ములో నుంచి ప్లాట్‌ఫాం కమీషన్ పేరిట నిర్వాహకులు ఏకంగా 10-15 శాతం వసూలు చేశారు. అయితే యాప్‌లో నుంచి సొమ్మును ఉపసంహరించుకునే క్రమంలో మాత్రం 5-10 శాతం లెవీ ప్రయోగించారు. సొమ్మును ఉపసంహరించకుండా తిరిగి గేమ్‌లను కొనసాగించేలా చేసేందుకు 'సూపర్‌బూస్టర్' ఆఫర్ల పేరిట 'గేమ్‌క్యాష్' ఆప్షన్‌లోకి మార్చేలా ప్రోత్సహించారు. వినియోగదారుల్ని ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలుగా మార్చి ప్లాట్‌ఫాం కమీషన్ రూపంలో సొమ్ము కొల్లగొట్టారు. ఆ సొమ్మును షేర్‌హోల్డర్లకు డివిడెండ్లు, బైబ్యాక్ షేర్ల రూపంలో బదిలీ చేశారు. అనంతరం మ్యూచువల్ ఫండ్స్, బాండ్లు, ఈక్విటీషేర్లు, స్థిరాస్తులు కొనుగోలు చేశారు.



విశ్వ వాయిస్
అవినీతిపై - అక్షర సమరం...
VISWAMVOICE TELUGU DAILY
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు






సోమవారం, 28 సెప్టెంబర్, 2026



www.viswamvoice.com
సత్యం • సమగ్రం • సమాజ బాధ్యత
www.viswamvoice.com


# శెట్టిబలిజల ఆత్మగౌరవానికి ప్రతీక దొమ్మేటి వెంకటరెడ్డి

**విద్యా వ్యాప్తికి, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారు**

**కూటమి ప్రభుత్వ హయాంలోనే బీసీలకు పెద్దపీట - దొమ్మేటి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**




**కైకలూరు/కలిదిండి, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** శెట్టిబలిజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, విద్యా వ్యాప్తి, సామాజిక అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం మూలలంక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, శెట్టిబలిజ సంఘ పెద్దల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టిబలిజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు విశేష కృషి చేశారని అన్నారు. విద్యా వ్యాప్తి కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన యావదాస్తిని ధారపోసిన గొప్ప సంఘసంస్కర్తగా ఆయన సేవలను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసిన దొమ్మేటి వెంకటరెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు పెద్దపీట వేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సామాజిక సేవలను కొనియాడారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొత్త నాగేంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వల్లభనేని శ్రీనివాసరావు, గ్రంథాలయ సంస్థ ఉమ్మడి జిల్లా చైర్మన్ జుత్తుక నాగరాజు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు బండి లక్ష్మి, శెట్టిబలిజ సంఘం ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇళ్ల వరప్రసాద్, బండి తులసిరావు, నియోజకవర్గ అధ్యక్షుడు గుత్తుల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీనివాసరావు, చొల్లంగి వెంకటరమణ, శెట్టిబలిజ సంఘం నాయకులు, అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహ దాతగ పాలిక శ్రీనును పలువురు అభినందించారు.

**పేపర్ మిల్ సెంటర్‌లో**

# ఘనంగా గణపతి నవరాత్రుల ముగింపు

**వెయ్యి మందికి అన్నప్రసాద వితరణ**



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** పేపర్ మిల్ సెంటర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. పేపర్ మిల్ ప్రధాన ద్వారం ఎదుటి వీధిలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి అన్నప్రసాద వితరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ సమన్వయకర్త టి.కె. విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. వివిధ వర్గాలకు చెందిన వారు స్నేహితులుగా ఏర్పడి వినాయక చవితి ఉత్సవాలను ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని కోరారు. కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సరస్వతీ పూజ నిర్వహించి విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో రావు అండ్ రావు, సతీష్, కుమార్, రాజు, రాము, యేసు, శేఖర్, నాగేంద్ర, ప్రసాద్, నాని, బుజ్జి, శ్రీను, సత్తిబాబు, జగదీష్, నాగేశ్వరరావు, ప్రకాష్, మణికంఠ, సత్య, పండు, సురేష్, వినోద్, అనిల్, వెంకటరమణ, గౌరీ, నాగలక్ష్మి, పి. లక్ష్మి, దుర్గ, ఈశ్వరి, లక్ష్మి, బంగారం, వరలక్ష్మి, దేవి ప్రవల్లిక, శ్రీలక్ష్మి, శ్యామల, అనూష తదితరులు సహాయ సహకారాలు అందించారు.

# విజయవాడలో విధి నిర్వహణలో సీఐ అలీ మృతి

**బందోబస్తులో ఉండగా గుండెపోటుతో కుప్పకూలిన వైనం - ఆసుపత్రికి తరలించినా ఫలితం దక్కని వైనం**

**సీఐ మృతితో పోలీసు శాఖలో తీవ్ర విషాదం - కుటుంబ సభ్యులు, సహోద్యోగుల కన్నీరుమున్నీరు**



**విజయవాడ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. నున్న పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా పనిచేస్తున్న అహ్మద్ అలీ, విధుల్లో ఉండగానే తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే, ఆదివారం సచివాలయ ఉద్యోగులు తలపెట్టిన ఆందోళన కార్యక్రమం నేపథ్యంలో విజయవాడ వ్యాప్తంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ భద్రతా ఏర్పాట్లలో భాగంగా సీఐ అహ్మద్ అలీ తన సిబ్బందితో కలిసి గాంధీ నగర్‌లోని ధర్నా చౌక్ వద్ద విధుల్లో పాల్గొన్నారు. పరిస్థితిని పర్యవేక్షిస్తూ, చురుకుగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఆయనకు హఠాత్తుగా ఛాతీలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన సహచర సిబ్బంది, ఇతర అధికారులు ఆయనను హుటాహుటిన విజయవాడలోని ఆంధ్రా హాస్పిటల్ కు తరలించారు. అత్యవసర విభాగంలో వైద్యులు ఆయనకు తక్షణ చికిత్స అందించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే, అప్పటికే ఆయన పరిస్థితి విషమించడంతో చికిత్స ఫలించక తుదిశ్వాస విడిచారు. విధి నిర్వహణలోనే ఒక సమర్థుడైన అధికారి ప్రాణాలు కోల్పోవడం పోలీసు వర్గాలను తీవ్రంగా కలిచివేసింది. సీఐ అలీ మరణవార్త తెలియగానే ఆయన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయనతో కలిసి పనిచేసిన సహచర అధికారులు, సిబ్బంది ఈ ఘటనతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి పట్ల పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. నిత్యం విధులకు అంకితభావంతో పనిచేసే అధికారిని కోల్పోయామని సహచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గుంటూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

**నిర్వాహకురాలితో పాటు మొత్తం ఐదుగురు అరెస్ట్ - వాట్సాప్ ద్వారా ఫొటోలు పంపి విటులను ఆకర్షిస్తున్నట్లు గుర్తింపు**

**నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు స్వాధీనం - అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**



**గుంటూరు, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** గుంటూరు నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఓ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. వాట్సాప్ ద్వారా విటులను ఆకర్షిస్తూ హైటెక్ పద్ధతిలో దందా నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసి, నిర్వాహకురాలితో సహా మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఎస్బీ డీఎస్పీ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ సీఐ పర్యవేక్షణలో పోలీసులు వ్యభిచార కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భారత్‌పేట 7వ లైన్‌లో ఒక ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) సిబ్బంది, అరండల్‌పేట ఎస్ఐ అశోక్ బృందంతో కలిసి ఆదివారం మధ్యాహ్నం 12:45 గంటల సమయంలో ఆ ఇంటిపై సంయుక్తంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో వ్యవస్థీకృతంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఇంట్లో ఉన్న నలుగురు మహిళలతో పాటు, ఒక విటుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి నుంచి 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గోరంట్లకు చెందిన పి. సాయి లక్ష్మి అలియాస్ అంజలి ఈ దందాకు నిర్వాహకురాలిగా వ్యవహరిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. విటులను ఆకర్షించేందుకు ఆమె వాట్సాప్ ద్వారా యువతుల ఫొటోలు పంపి డీల్స్ కుదుర్చుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న ఐదుగురిని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గంలో**

# వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ

**మెరకముడిదాం మండలంలో సామూహికంగా రాజీనామా చేసిన నేతలు**

**పార్టీని వీడిన వారిలో మండల అధ్యక్షుడు, 13 గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు**

**బొత్స మేనల్లుడు చిన్న శ్రీను బాటలోనే పయనిస్తామని వెల్లడి - త్వరలో టీడీపీలో చేరనున్నట్లు ప్రకటించిన నేతలు**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గం చీపురుపల్లిలో ఆ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మెరకముడిదాం మండలంలో పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు సామూహికంగా రాజీనామా చేశారు. దీంతో స్థానిక రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. వివరాల్లోకి వెళితే.. మెరకముడిదాం వైసీపీ మండల అధ్యక్షుడు కోట్ల వెంకట్రావుతో పాటు 13 గ్రామాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నేతలు ఆదివారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖలను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పంపుతున్నట్లు వారు తెలిపారు. ఇటీవలే వైసీపీని వీడి టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను తామంతా అనుసరిస్తామని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. త్వరలోనే వారంతా టీడీపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. గతంలో కూడా చీపురుపల్లికి చెందిన ఓ మాజీ జెడ్పీటీసీ దంపతులు పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో చీపురుపల్లి నుంచే పోటీ చేస్తానని బొత్స సత్యనారాయణ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన సొంత నియోజకవర్గంలోనే పార్టీ సంస్థాగత నిర్మాణం బలహీనపడటం వైసీపీకి ఇబ్బందికర పరిణామంగా మారింది. ఈ వరుస రాజీనామాలు రానున్న రోజుల్లో నియోజకవర్గ రాజకీయ సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి.







మరిన్ని వార్తా విశేషాలకై...

విశ్వ వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

సోమవారం, 28 సెప్టెంబర్ 2026
www.viswamvoice.com






# హామీలు అమలు చేయకపోతే ఛలో అసెంబ్లీ

**కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయిస్తున్న ప్రభుత్వం**

**నవంబర్‌లో 3.5 లక్షల మందితో రాష్ట్రవ్యాప్త మహా ఉద్యమం**

**ఏపీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జేఏసీ రాయలసీమ రణభేరి సదస్సు హెచ్చరిక**




**తిరుపతి, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** గత రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలకు వినతులు సమర్పిస్తూ, నిరీక్షిస్తూ వచ్చారని, ఇకపై హక్కుల సాధన కోసం ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని ఏపీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జేఏసీ ప్రకటించింది. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే నవంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 3.5 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సమీకరించి 'ఛలో అసెంబ్లీ'తో పాటు భారీ ఉద్యమానికి సిద్ధమవుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రాంతీయ సదస్సుల్లో భాగంగా ఆదివారం తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో రాయలసీమ రణభేరి సదస్సు ఘనంగా జరిగింది. తిరుపతి జిల్లా జేఏసీ చైర్మన్ జి. నాగవెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సదస్సులో శాసనమండలి మాజీ ప్రొటెం స్పీకర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం, జేఏసీ గౌరవాధ్యక్షులు ఏ.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా పేరుకుపోయాయని పేర్కొన్నారు. తక్కువ వేతనాలతో ప్రభుత్వ శాఖల్లో కీలకమైన సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, సంక్షేమ పథకాలు, క్రమబద్ధీకరణ వంటి అంశాల్లో న్యాయం జరగడం లేదని విమర్శించారు. రూ.7 వేల నుంచి రూ.8 వేల వంటి అతి తక్కువ వేతనాలతో పనిచేసే ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ కొన్ని సంక్షేమ పథకాల నుంచి దూరం చేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవన పరిస్థితులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని స్కీమ్ వర్కర్లు, షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న లక్షలాది కార్మికుల వేతనాలు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదర్శ యజమానిగా వ్యవహరించాల్సిన ప్రభుత్వమే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో తక్కువ వేతనాలకు పని చేయిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతోందని నాయకులు ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించి న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుల స్ఫూర్తిని ప్రభుత్వాలు అమలు చేయాలని వారు కోరారు. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు వివిధ విధానాలు అమలు చేస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సదస్సు పిలుపునిచ్చింది. అక్టోబర్ 2న విశాఖపట్నంలో సత్యాగ్రహ దీక్ష, అక్టోబర్ 4న రాజమండ్రిలో మహాగర్జన సదస్సు నిర్వహించి, అనంతరం రాష్ట్రవ్యాప్త పోరాటానికి ఉద్యోగులను సమాయత్తం చేయాలని నిర్ణయించారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ బి.కాంతారావు మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రితో ఉద్యోగ సంఘాల సమావేశంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలకు తగిన ప్రాధాన్యం లభించలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న తమను విస్మరించడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు రావడం లేదు. ఇక వినతిపత్రాలతో మాత్రమే సరిపెట్టుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెతో సహా మరింత విస్తృతమైన ఉద్యమాలకు సిద్ధమవుతాం" అని ఆయన హెచ్చరించారు. జేఏసీ జనరల్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారానే గతంలో వేతనాల పెంపు, ఇతర కొన్ని సౌకర్యాలను సాధించుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత, సమాన వేతనం కోసం మరింత ఐక్యంగా, రాజీలేని పోరాటం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ ప్రభుత్వ సేవల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఇతర కార్మిక వర్గాలతో కలిసి విస్తృత ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలను ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ భద్రతతో పాటు ప్రజల ప్రయోజనాలపైనా ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దయామణి మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగులంతా శాఖలు, సంఘాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు చినబాబు, జనరల్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, సీఐటీయూ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, రాష్ట్ర నాయకులు రవిప్రకాశ్, అప్పారావు తదితరులు ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్టోబర్ 1న రామచంద్రపురంలో

# మెగా ఉద్యోగ మేళా

**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో అక్టోబర్ 1వ తేదీన రామచంద్రపురంలోని వివిఎస్‌ఎం డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళాను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 ఉద్యోగ మేళాలను విజయవంతంగా నిర్వహించి వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 20 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 1500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, పీజీ విద్యార్హతలు కలిగిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,000 నుండి రూ.40,000 వరకు వేతనం, అలాగే పీఎఫ్, ఈఎస్ఐ, భోజనం, వసతి తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వివరించారు. ఉద్యోగార్థులు ఉదయం 9 గంటలకు వివిఎస్‌ఎం డిగ్రీ కళాశాలకు హాజరై తమ విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులతో రావాలని మంత్రి సూచించారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 7799376111, 7799376222 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

రామచంద్రపురంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఘనంగా ఉచిత మెగా వైద్య, కంటి శిబిరం




**రామచంద్రపురం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు భరోసానిచ్చేలా ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం లయన్స్ క్లబ్ మరియు కాకినాడ ఎస్.కే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 250 మందికి నిపుణులైన వైద్యుల చేత ఉచిత న్యూరాలజీ వైద్య పరీక్షలు నిర్వహించి, రోగుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరానికి అవసరమైన మందులన్నింటినీ వున్నగిరి ఆదినారాయణ రావు ప్రత్యేకంగా స్పాన్సర్ చేయడం ద్వారా ఎంతోమందికి ఉచిత వైద్యం అందేలా సహకరించారు. ఇదే వేదికగా కొత్తపేట గౌతమి నేత్రాలయం వారి సౌజన్యంతో మరో ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి నేత్ర నిపుణులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపాలను గుర్తించారు. అవసరమైన వారికి ఉచిత కంటి మందులను పంపిణీ చేశారు. ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని శిబిర నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బెజవాడ కామరాజు మరియు ఆయన వైద్య సిబ్బంది, ఆప్టోమెట్రిస్ట్ కాదా వీరబాబు మరియు వారి సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూ పరీక్షలు నిర్వహించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను ఉచితంగా అందించేలా లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ సేవలను స్థానికులు, రోగులు ఎంతో అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ఆ రెండు పార్టీలతో నష్టమే..

**ఈ నెల 30న ఆధారాలతో వస్తా: విజయసాయిరెడ్డి - ఆధారాలతో సహా వివరాలు బయటపెడతానని ప్రకటన**

**ఉత్తరాంధ్ర సమస్యలు, మత మార్పిడులపైనా మాట్లాడనున్నట్లు వెల్లడి - ప్రజల ముందు మరో 5 కొత్త ప్రతిపాదనలు ఉంచనున్న విజయసాయి**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి మరో కీలక ప్రెస్‌మీట్‌కు సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ రాజకీయ పార్టీల వల్ల ప్రయోజనం లేకపోగా, తీవ్ర నష్టం జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెడతానని ఆయన ప్రకటించారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు, విశాఖపట్నంలోని దసపల్లా హోటల్ వేదికగా ఈ వివరాలను వెల్లడిస్తానని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పలు కీలక అంశాలను ప్రస్తావించనున్నట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జరుగుతున్న అన్యాయం, ప్రస్తుత రాజకీయాల్లోని తెరవెనుక పొత్తులు, గిరిజనులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మత మార్పిడుల వంటి విషయాలపై మాట్లాడతానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆయన ఆహ్వానించారు. ఇప్పటికే విజయవాడ, అనంతపురంలో నిర్వహించిన ప్రెస్‌మీట్ల ద్వారా 10 ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచినట్లు ఆయన గుర్తుచేశారు. తాజాగా విశాఖ సమావేశంలో మరో 5 కొత్త ప్రతిపాదనలను ముందుకు తేనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విజయసాయి రెడ్డి తన సోషల్ మీడియా ఖాతాలో ఓ ప్రకటన విడుదల చేశారు.

కూటమిలో సమన్వయమే

# స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం

**పల్లా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే

# ప్రభుత్వ లక్ష్యం

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**విజయవాడ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన హక్కులు, సౌకర్యాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ఉద్యోగుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. గతంలో సీసీ రూల్స్, విధివిధానాలను పూర్తిస్థాయిలో పాటించకుండా కొన్ని నియామకాలు జరిగిన పరిస్థితులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల క్రమబద్ధీకరణ, రేషనలైజేషన్‌తో పాటు వారికి అందాల్సిన సౌకర్యాలను కల్పించడంపై దృష్టి సారించిందన్నారు. ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలు చేయాల్సిన సమయంలో గత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని, తమ ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతోందని తెలిపారు. అలాగే నోషనల్ ఇంక్రిమెంట్స్ వంటి అంశాలను కూడా ఉద్యోగుల ప్రయోజనాల కోణంలో పరిశీలిస్తున్నామని చెప్పారు. జీవో నంబర్ 11కు సంబంధించి కూడా గతంలో పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు తదితర కింది స్థాయి ఉద్యోగులు నిర్వహించే పనులకు సంబంధించి సిబ్బంది నియామకాలు చేపట్టిన పరిస్థితులు ఉన్నాయని మంత్రి వివరించారు. అదే సమయంలో ప్రజలకు అందే పౌర సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉద్యోగులకు మరింత అనుకూలమైన విధానాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

రామచంద్రపురంలో ఘనంగా

# జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు




**రామచంద్రపురం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** శాస్త్ర విజ్ఞానంతోనే సమాజ వికాసం సాధ్యమని చాటిచెప్పేలా రామచంద్రపురం వీఎస్‌ఎం కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా శాఖ అధ్యక్షుడు జనపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం ప్రారంభంలో స్వర్గీయ ఎంపీ పరమేశ్వరన్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన సేవలను డాక్టర్ బి. రాంప్రసాద్ స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ.. సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజలు, విద్యార్థుల్లోని మూఢనమ్మకాలు, అపోహలు తొలగిపోవాలని, ఆ దిశగా జనవిజ్ఞాన వేదిక నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాధాన్యతను డాక్టర్ ఈ.ఆర్. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కోశాధికారి గొంటి గిరిధర్, పర్యావరణ కన్వీనర్ కేవీవీ సత్యనారాయణ, చెకుముకి కన్వీనర్ ఎన్. అబ్బులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీవీ వరప్రసాద్ తదితరులు వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన 38 విద్యార్థుల బృందాల (టీమ్స్) మధ్య ఈ సంబరాలు ఉత్సాహంగా సాగాయి. విద్యార్థులకు ముందుగా రాత పరీక్ష, ఆ తర్వాత ప్రాక్టికల్ రౌండ్ నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విజేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జి. ఈశ్వరరావు, సీహెచ్. తులసీరావు, డాక్టర్ సీహెచ్. రవికుమార్, యూ. మాచిరాజు, వారణాసి సత్యనారాయణ, పెదపాటి నరసింహారావు, శ్రీదేవి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



### కాకినాడ శిల్పారామంలో

# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**భారతీయ సంస్కృతి సంప్రదాయాల వైభవానికి అద్దం పట్టే ఆత్మీయ ప్రయాణమే పర్యాటకం**

**శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మ శ్రీ**




**కాకినాడ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ సంస్కృతి, సంప్ర దాయాల వైభవానికి అద్దం పట్టే ఆత్మీయ ప్రయాణమే పర్యాటక మని శాసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక శిల్పా రామంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో టూరిజం విత్ ఏఐ టెక్నాలజీ బెటర్ టూరిజం, మంచి భవిష్యత్తు అనే థీమ్‌తో ఎక్స్‌ప్లోర్ కాకినాడ కార్యక్రమాన్ని ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ పర్యాటకం కేవలం ప్రయాణాలు, సందర్శనీయ ప్రాంతాల సందర్శనకే పరిమితం కాదని,వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలను తెలుసుకునే ఆత్మీయ అనుభూతి అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని,దేశ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థలోని విలువలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భారతీయ విభిన్నసంస్కృతి సంప్రదాయాలను అందరికీ పరిచయం చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య రూపకాలు,వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని ఎమ్మెల్సీ ప్రశంసించారు. చిన్నారులను సంప్రదాయ కళలు,నృత్యం, సంగీతం వంటి రంగాల్లో పాల్గొనేలా తల్లిదండ్రులుప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మార్గ దర్శకత్వం లో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత వినూత్నం గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా పర్యాటక అధికారి వి.వి.వి.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. చారిత్రక దేవాలయాలు,ఉప్పాడ చేనేత కళలు,హస్తకళలు, స్థానిక సంస్కృతి ప్రత్యేక ఆకర్షణలుగా ఉన్నాయని అన్నారు.కాకినాడ లోని ఎన్టీఆర్ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ సాధించే దిశగా నెదర్లాండ్స్‌కు చెందిన సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. హోప్ ఐలాండ్, మడ అడవుల సహజ సిద్ధమైన వాతావరణాన్ని వినియోగించుకుని పర్యావరణహిత బోటు సర్వీసులు, వీకెండ్ టూరిజం వంటి కార్య క్రమాలను అందుబాటు లోకి తీసుకురావడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల కాకినాడ జిల్లాను సందర్శించిన కేంద్ర పర్యాటక శాఖ బృందం కూడా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అనుకూల అవకాశాలను పరిశీలించి మద్దతు తెలిపినట్లు వెల్ల డించారు.ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వం, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీ య, తృతీయ బహుమతులు అందించి,సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పర్యాటక అధికారి వాసం శెట్టి త్రిమూర్తులు,శిల్పా రామం ఏఓ మోహన తేజ, శిల్పారామం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు

# క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా స్పందన తెలియజేయండి : కలెక్టర్

**కాకినాడ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత,జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగు పరచడం, వ్యవస్థ ను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతోఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్నిసేకరించేందుకు జిల్లా మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శించాలనినిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా,మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ,నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్




ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. పౌరులుపి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్ ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చునన్నారు.క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback కు చేరుతుందని అన్నారు.పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ప్రతీ సోమవారంజిల్లా కలెక్టర్ కార్యాలయం లోను,మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్.లో అర్జీలు అందించండి,వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

### తొలి అడుగులోనే అగ్నిపరీక్ష..

# బొత్స కూతురు పాస్ అవుతారా?

రాజకీయ వారసుల ఎంట్రీ ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. అందునా ఉద్దండ నేతల ఇళ్ల నుంచి వచ్చే కొత్త గళాలపై అందరి ఫోకస్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ సరిగ్గా అలాంటి ఆసక్తే నెలకొంది. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన వేళ.. ఆమెకు తొలి అడుగులోనే భారీ అగ్నిపరీక్ష ఎదురుకాబోతోంది. ఇటీవల జరిగిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, మండలాల మార్పుల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. కొత్తగా ఏర్పాటైన పరిమిత మండలాల జెడ్పీలో ఎక్కువ భాగం భీమిలి నియోజకవర్గం పరిధిలోనే ఉండటం గమనార్హం. భీమిలి, ఆనందపురం, పద్మనాభం వంటి కీలక మండలాలతో పాటు పెందుర్తి పరిధి కూడా జెడ్పీ పరిధిలోకి రావడంతో.. ఇక్కడ రాజకీయ వ్యూహాలు తలకిందులవుతున్నాయి. బలం ఎక్కడుందో అక్కడే రాజకీయం నడవాల్సి ఉండటంతో,



ప్రత్యక్ష యుద్ధానికి అధికార, విపక్షాలు రెడీ అవుతున్నాయి.

**కూటమి వ్యూహాలను ఎదుర్కోవడం సులువేనా?**

భీమిలి ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కూటమికి క్షేత్రస్థాయిలో గట్టి పట్టుంది. ఈ నేపథ్యంలో కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రమే కాకుండా, మూడు జెడ్పీటీసీ స్థానాలు, సుమారు యాభైకి పైగా ఎంపీటీసీ స్థానాలను గెలుచుకోవాల్సిన బాధ్యత అనూషపై ఉంది. జీవీఎంసీలో విలీనం కాగా మిగిలిన ఐదు డివిజన్లలోనూ సత్తా చాటాల్సిన పరిస్థితి. విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి భీమిలి నుంచే బలమైన రాజకీయ పునాది అవసరం. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అంత సులువుగా లేవని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఇక్కడ అనుభవం ఉన్న సీనియర్ నేతలే కూటమి ఉధృతిని తట్టుకోలేక వెనకడుగు వేసిన దాఖలాలున్నాయి. అయితే రాజకీయాల్లో చాణక్యుడిగా పేరున్న బొత్స సత్యనారాయణ తన అనుభవంతో కూతురికి దిశానిర్దేశం చేయగలరు. కానీ ఆయన ఏకకాలంలో తన సొంత ప్రాంతమైన విజయనగరం జిల్లా రాజకీయాలను కూడా బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. ఎటుచూసినా సవాళ్లతో కూడుకున్న ఈ రాజకీయ రణరంగంలో బొత్స అనూష తన తొలి ప్రయత్నంలోనే ఏ మేర రాణిస్తారు? అనుభవజ్ఞులైన ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొని పార్టీకి విజయాన్ని అందిస్తారా? లేదా? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### తుఫాను అనంతరం మండలంలో

# పర్యటించిన ప్రత్యేక అధికారి



**కోటనందూరు, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో తుఫాన్ అనంతరం మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. కోటనందూరు, కాకరాపల్లి, అల్లిపూడి, ఎల్ డి పేట, కే కొట్టాం, పి కొట్టాం గ్రామాల్లో పర్యటించి తుఫాను వల్ల గ్రామాల్లో త్రాగునీరు, వ్యవసాయ పంటలు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర వాటిలను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు గ్రామ కార్యదర్శులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఆయా శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వాటి వివరాలను అధికారులు ప్రత్యేక అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి వెంకటనారాయణ, తాహసిల్దార్ బి రాజు, డిప్యూటీ తాసిల్దార్ పి వి వి సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో జై రామ్, వ్యవసాయ శాఖ అధికారులు చంద్రశేఖర్, జే అప్పారావు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బెండపూడి మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేయాలి

**విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలి : ఎస్ఎఫ్ఐ**






**కోటనందూరు, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడం వల్లే తరచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు అన్నారు. శనివారం నాడు తుని బాలికల జూనియర్ కళాశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థులను ఎస్ఎఫ్ఐ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా గంగా సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంట విధానం, ఆహార పదార్థాల నాణ్యతపై అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా ముందుగా రుచి చూడాలనే నిబంధన ఉన్నప్పటికీ, అది క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెండపూడి మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేసి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించేలా సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జి.రాము, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థకు గురైన

# విద్యార్థినిలను పరామర్శించిన యనమల





**కోటనందూరు, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా,తుని పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహం లో ఫుడ్ పాయిజన్ అయ్యి అస్వస్థతకు గురైన విద్యార్థినిలను తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జనసేన పార్టీ నాయకులు యనమల కృష్ణుడు మరియు తుని జనసేన పార్టీ నాయకులు పొల్నాటి శేషగిరిరావు, చోడిశెట్టి గణేష్ లతో కలిసి సందర్శించారు. అస్వస్థతకు గురైన 23 మంది విద్యార్థినిలను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి విద్యార్థినిలకు తగిన వైద్యం అందించాలని తెలిపారు. అనంతరము ఓ ఆర్ ఎస్ ఎల్,ఫ్రూట్స్, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.



# తెలుగు సాహిత్య వైభవం చిరకాలం వెలుగొందాలి



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం: తెలుగు భాషా సాహిత్య వైభవం చిరకాలం వెలుగొందాలని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం కులపతి కేవీవీ సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ఆకాంక్షించారు. మహాకవి గురజాడ అప్పారావు జయంతోత్సవం సందర్భంగా చైతన్య సారస్వత పరిషత్, తెలుగు భాషా చైతన్య సమితి, కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం విశ్వవిద్యాలయంలో జాతీయ తెలుగు శతకవి సమ్మేళనం, తెలుగు జాతీయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైతన్య రాజు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి కవులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కవులు, సాహితీవేత్తల కృషి వల్ల తెలుగు భాష నిరంతరం ప్రజ్వలిస్తోందని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య పోషకుడిగా భాషా వైభవాన్ని కొనసాగించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కుసుమ ధర్మన్న కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ మాట్లాడుతూ తెలుగు భాష కోసం మహాకవి గురజాడ అప్పారావు చేసిన సేవలు అమూల్యమన్నారు. పిల్లల్లో తెలుగు భాషపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. కథలు, గేయాల ద్వారా తెలుగు భాష గొప్పతనాన్ని చిన్నారులకు పరిచయం చేయాలన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు పి. బడే సాబ్ మాట్లాడుతూ తెలుగు భాషపై తనకు ఎంతో మమకారం ఉందన్నారు. భాష పరిరక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు కృషి చేస్తానన్నారు. గురజాడ అప్పారావు మునిమనుమడు డాక్టర్ ఎం. విజయ గోపాల్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు యుగకర్త అని పేర్కొన్నారు. ఆయన మాతృభాషలో రచించిన ఐదు కథలు నేటికీ ఆణిముత్యాలుగా నిలిచాయని అన్నారు. గురజాడ ఋషితుల్యుడు, ప్రజ్ఞాశీలి కావడంతోనే గొప్ప సాహిత్యాన్ని సృష్టించగలిగారని పేర్కొన్నారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, సహ సమన్వయకర్త డాక్టర్ పి.వి.బి. సంజీవరావు, విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ యు. చంద్రశేఖర్, సహ ఉపకులపతి డాక్టర్ కేవీబీ రాజు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.ఎం.ఎం.ఎస్. శర్మ, డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ కే. వల్లి మాధవి, మాజీ ఎమ్మెల్సీ పి. రఘువర్మ, నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ రెక్టర్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి, సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి. కన్నయ్య, సాహితీవేత్త ఎర్రప్రగడ రామకృష్ణ, విశ్రాంత ఎస్పీ ఏ.వి. సుబ్బరాజు, నాట్యాచార్యులు సప్ప దుర్గాప్రసాద్, తెలంగాణ నమూనా పాఠశాలల విశ్రాంత సంయుక్త సంచాలకురాలు పి. సరోజినీ దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 47 మంది కవులు సమర్పించిన పత్రాలతో రూపొందించిన 'గురజాడ సాహితీ సమాలోచన' ప్రత్యేక సంచికను చైతన్య రాజు అతిథులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి హాజరైన వంద మందికి పైగా కవులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

# ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్ద పీట : బత్తుల

## బత్తుల ఆధ్వర్యంలో 264 మందికి 1.07 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**కోరుకొండ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంలో భాగంగా ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఆదివారం గాదరాడ ఓం శివశక్తి పీఠం – శంబాలనగరం కళ్యాణ మండపంలో శాసనసభ్యులు బత్తుల ఆధ్వర్యంలో ఎన్డీఏ నాయకులు తదితరుల చేతుల మీదుగా రాజానగరం నియోజకవర్గానికి చెందిన 264 మంది లబ్ధిదారులకు కోటి ఏడు లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, ముఖ్యమంత్రి సహాయనిధి గత ఏ ప్రభుత్వంలోనూ లేని విధంగా, సకాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మెరుగైన వైద్యం కోసం సకాలంలో పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు రాజానగరం నియోజక వర్గానికి సుమారు 20కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించామన్నారు. అదే విధంగా 68లక్షల రూపాయలు ఎల్ఓసిలు లబ్ధిదారులు అందించమన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎన్డీఏ ప్రభుత్వానికి, బత్తుల దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేవ కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, జనసేన నాయకులు అడ్డాల శ్రీను, మేడిశెట్టి శివరాం, యర్రంశెట్టి పోలారావు, అడపా శ్రీనివాస్, ముక్క రాంబాబు, తన్నీరు తాతాజీ, మట్టా నాగేశ్వరరావు, ప్రగడ జోగారావు, తాటికొండ బుజ్జి, చిట్టిప్రోలు సత్తిబాబు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అక్రమాలపై విచారణ జరపాలి

## 2024 ఎన్నికల ఫలితాలపై అనుమానాలు.. విచారణకు ఆదేశించాలని మేడా శ్రీనివాస్ డిమాండ్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** 2024 ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల్లో చోటుచేసుకున్నాయని తాము ఆరోపిస్తున్న ఎన్నికల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన వారాంతపు సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికల ఫలితాల వెనుక ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు ఉన్నాయని మేడా శ్రీనివాస్ ఆరోపించారు. ఎన్నికల నిర్వహణ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై వస్తున్న ఆరోపణలను పరిశీలించాలని కోరారు. 2024 ఎన్నికల విజయాలను పునఃపరిశీలించి ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాలని అన్నారు. జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయింపు విషయంలో తమ పార్టీ న్యాయపోరాటం చేసిందని తెలిపారు. గాజు గ్లాసు గుర్తు విషయంలో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అభ్యంతరాలను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై తమ పార్టీ తరఫున న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయాన్ని గుర్తుచేశారు. గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అభ్యంతరాలను దాఖలు చేసినట్లు అప్పటి వార్తా కథనాలు కూడా వెల్లడించాయి. రాజమహేంద్రవరం లోక్‌సభ నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన తనకు ఎన్నికల సమయంలో గుర్తుకు సంబంధించిన సమస్యలు ఎదురయ్యాయని మేడా శ్రీనివాస్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం కొనసాగుతోందని తెలిపారు. 2024 రాజమహేంద్రవరం లోక్‌సభ ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి విజయం సాధించగా, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థి మేడా శ్రీనివాసరావుకు 2,429 ఓట్లు నమోదయ్యాయి. ఎన్నికల సంఘం పనితీరు, ఎన్నికల గుర్తుల కేటాయింపు, ఓటింగ్ యంత్రాలపై వస్తున్న ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని ఆయన కోరారు. 2029 ఎన్నికల్లో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శక చర్యలు చేపట్టాలని అన్నారు. జనసేన పార్టీ 2024లో పోటీ చేసిన స్థానాల్లో సాధించిన విజయాలపై కూడా దర్యాప్తు జరపాలని మేడా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ విజయంపై విచారణకు ఆదేశించాలని కోరారు. ఎన్నికల ఫలితాలపై తాము చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని, వాటిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రచారం, సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వివిధ ఆరోపణలపై కూడా పరిశీలన జరగాలని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నుంచి వచ్చిన నిధులు, జల జీవన్ మిషన్ కింద వచ్చిన నిధుల వినియోగంపై కూడా సమగ్ర విచారణ జరపాలని మేడా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆ నిధులు ఏ పనులకు ఖర్చయ్యాయి, వాటి వినియోగంలో అక్రమాలు జరిగాయా అనే అంశాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. తమ ఆరోపణలపై నిష్పక్షపాత దర్యాప్తు సంస్థతో విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. జనసేనలోని మేధావులు ఎవరైనా చర్చకు వస్తే ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సమావేశానికి పార్టీ సీనియర్ సభ్యుడు పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో డి.వి. రమణమూర్తి, సిమ్మా దుర్గారావు, ఎం.డి. హుస్సేన్, దుడ్డే సురేష్, వర్ధనపు శరత్‌కుమార్, వల్లి శ్రీనివాసరావు, ఆకుల మణికాంత్, మేడిచర్ల శ్రీనివాసరావు, జవ్వాది మోహన్, వాడపల్లి జ్యోతిష్, చల్లా సాంబశివరావు, త్రిపురాల పాండవులు, మాసా అప్పాయమ్మ, దబ్బా రత్నకుమారి, కారుమూరి యుగంధర్, గుడ్ల దుర్గాప్రసాద్, మాసా కుశలయ్య తదితరులు పాల్గొన్నారు. గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం, అనంతరం న్యాయస్థానంలో జరిగిన పరిణామాలపై స్వతంత్ర వార్తా ఆధారాలు ఉన్నాయి. అయితే ఈ ప్రకటనలోని ఎన్నికల మోసం, కుట్ర, అక్రమ విజయం వంటి అంశాలను మేడా శ్రీనివాస్ ఆరోపణలుగానే వార్తలో పేర్కొన్నాను.

# పలుమండలాల్లో పలువురిని పరామర్శించిన జక్కంపూడి



**కోరుకొండ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గంలోని సీతానగరం, కోరుకొండ మండలాల్లో వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబా లను పరామర్శించి, మృతులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబసభ్యులు అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి తాము అన్నివిధాల అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. సీతానగరం మండలంలోని చీపురుపల్లి,వంగలపూడి, పురుషోత్తపురం, రఘుదేవపురం, మిర్తిపాడు గ్రామాల్లో పలువున్న పరామర్శించారు. కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం, కోటి,గరగలంపాలెం గ్రామాల్లో పలువురి ఆరోగ్యంపై ఆరా తీసి, తామంతా ఉన్నామని ధైర్యంగా ఉండాలన్నారు. ఇటీవల పశ్చిమ గోనగూడెంలో మృతి చెందిన సోడాదాసి వీరబాబు, శివ కుటుంబసభ్యులను పరామర్శించి,మృతులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.గ్రామాల్లో ఏ కార్యకర్తకు ఏ ఇబ్బంది ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, జక్కంపూడి కుటుంబం వారికి ఇప్పుడు అండదండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నీరుకొండ బాబ్జి, సూరిశెట్టి కుటుంబరావు, బోడపాటి కొండబాబు, వెలిచేటి స్వామి, బత్తిన చిన్ని, తుళ్లూరి గంగరాజు, మేడిశెట్టి శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించిన జక్కంపూడి రాజా



**సీతానగరం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కుటుంబ సభ్యులను, అ నారోగ్యంతో బాధపడుతున్న పలు వురిని ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మె ల్యే జక్కంపూడి రాజా శనివారం రాత్రి పరామర్శించారు. చీపురుపల్లి, వంగలపూడి, పురుషోత్తపట్నం, రఘుదేవపురం, కాటవరం, మిర్తి పాడు గ్రామాల్లో పలువురిని ఆయ న పరామర్శించారు.అనారోగ్యంతో ఉన్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పార్టీ నాయకులు, కా ర్యకర్తలకు ఎల్లవేళలా తాను అందు బాటులో ఉంటానని, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా అండ గా ఉంటానని జక్కంపూడి రాజా భరో సా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుకొండలో 36వ శరన్నవరాత్రి మహోత్సవాలకు ముహూర్తం నిశ్చయం



**కోరుకొండ, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో 36వ శరన్నవరాత్రి మహోత్సవాలకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో శుభ ముహూర్తం నిశ్చయించినట్లు ఆలయకమిటీ వ్యవస్థాపకులు నీరుకొండ వర్ధన విజయ భాస్కరరావు (బాబ్జి) తెలిపారు. ఆదివారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో శరనవరాత్రి మహోత్సవాల సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ వ్యవస్థాపకులు బాబ్జి,ఆలయ కమిటీసభ్యులు మాట్లాడుతూ వచ్చే నెల ఒకటో తేదీ గురువారం ఉదయం 9-44 నిమిషాలకు "పందిరిరాట" వేయడానికి వేద పండితులు ముహూర్తం నిశ్చయించారన్నారు.11వ తేదీ ఆదివారం ఉదయం 8-09నిమిషాలకు ఆలయ వ్యవస్థాపకులు వర్ధన విజయ భాస్కరరావు దంపతులు చేతుల మీదుగా కలశస్థాపన జరుగుతుందన్నారు.16వ తేదీ శుక్రవారం అమ్మవారి మూలానక్షత్ర సందర్భంగా "సామూహిక కుంకుమార్చన"లు నిర్వహిస్తామన్నారు.22వ తేదీ గురువారం వైభవంగా అమ్మవారి "గ్రామోత్సవం,నిమజ్జన" కార్యక్రమం జరుగుతుందన్నారు. యావన్మంది భక్తులు శరనవరాత్రి మహోత్సవంలో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ కమిటీసభ్యులు, మోటార్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ సిబ్బంది నిర్వాకం



**సీతానగరం, సెప్టెంబర్ 27, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం దేవాంగుల వీధిలోని అం గన్వాడీ కేంద్రంలో తీవ్ర నిర్లక్ష్యం వె లుగు చూసింది. పాఠశాలకు వచ్చిన చిన్నపిల్లలను గదిలో ఉంచి బయట గడియ పెట్టి అంగన్వాడీ టీచర్, సహాయకురాలు ఇద్దరూ ఇళ్లకు వెళ్లి పోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గదిలో సిబ్బంది ఎవరూ లేకపోవడం బయటకు వెళ్లే దారి లేకపోవడంతో భయానికి గురైన పసిపిల్లలు లోపల నుంచి ఇనుప గేటు పైకి ఎక్కి ఊగుతూ కనిపిం చారు.పైనుంచి ఏ మాత్రం చేయి జారి కిందపడిన తీవ్ర ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఒకవేళ లోపలికి విష సర్పాలు ప్రవేశించినా లేదా అగ్ని ప్రమాదం సంభవించిన పసిపిల్లల ప్రాణాలకు ఎవరు బాధ్య త వహిస్తారని స్థానికులు మండి ప డుతున్నారు ఈ దారుణ ఘటనపై అధికారులు స్పందించకపోగా విష యాన్ని బయటకు రాకుండా గుట్టు చప్పుడు కాకుండా ఉంచేందుకు ప్రయత్నించడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.






సినిమాల్లో ఎంతో మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్ గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు. దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్‌గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు. దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు. అయితే కొంతమంది ముద్దుగుమ్మలు కొన్ని సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రం ఒకటి రెండు మాత్రమే.. హిందీలోనూ ట్రై చేసింది కానీ.. అక్కడా లాభం లేకుండా పోయింది. దాంతో సోషల్ మీడియాలో అరాచకం చేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు. ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది..కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. బాలీవుడ్ ఇండస్టీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తుంది ఈ చిన్నది.

# ఆది పినిశెట్టి, నిక్కీ గల్రాని విడాకులు..

### క్లారిటీ ఇచ్చిన హీరో! అసలు మ్యాటర్ ఏంటంటే..



యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ ఆదిపినిశెట్టి. హీరోగా రాణిస్తూనే మరో వైపు విలన్ గాను మెప్పిస్తున్నాడు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన సరైనోడు సినిమాలో ఆది పవర్ ఫుల్ విలన్ పాత్రలో కనిపించి ఆకట్టుకున్నాడు. రీసెంట్ గా అఖండ 2 సినిమాలో విలన్ గా నటించి మెప్పించారు. నటుడు ఆది పినిశెట్టి ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, తన వివాహం, నిక్కీ గల్రానితో అనుబంధం, విడాకుల పుకార్లపై స్పష్టత ఇచ్చారు. ఒక స్టార్‌గా, ఆది పినిశెట్టికి వేలాది ప్రపోజల్స్ వస్తాయని, సోషల్ మీడియా ఇన్బాక్స్‌లు నిండిపోతాయని యాంకర్ ప్రశ్నించగా, తాను సాధారణంగా వాటిని పట్టించుకోనని ఆది బదులిచ్చారు. కేవలం సినిమా ప్రమోషన్ల సమయంలో ట్యాగ్‌లు, మెసేజ్‌లు చూస్తానని, కానీ మిగతా సమయాల్లో చూడటానికి సమయం కూడా ఉండదని అన్నారు. జనాల్లోకి వెళ్లడానికి, సాధారణ ప్రజలతో కనెక్ట్ అవ్వడానికి మాస్క్ ధరించి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (బస్సు, మెట్రో) లో ప్రయాణిస్తానని, సాధారణ దుస్తులు ధరిస్తానని తెలిపారు. తన హెయిర్‌స్టైల్ మాత్రమే తనను గుర్తించేలా చేస్తుందని, షూటింగ్‌లు లేనప్పుడు చాలా సాధారణంగా ఉంటానని చెప్పారు. చెన్నైలోని ఐలాండ్ గ్రౌండ్స్‌లో జరిగే ఎగ్జిబిషన్‌లను సందర్శించడం తనకు ఇష్టమని, ఆ విధంగా ప్రజలతో మమేకమవుతానని వివరించారు. వేలాది మంది ప్రపోజల్స్‌ను కాదని నిక్కీని ఎందుకు ఎంచుకున్నారని అడిగినప్పుడు, నిక్కీ తన జీవితంలో రైట్ పర్సన్ అని ఆది పేర్కొన్నారు. ఆమె మొదట తనకు మంచి స్నేహితురాలని, తన కుటుంబంతో, తన సోదరుడితో నిక్కీకున్న బంధం నిజమైనదని, అది కాలంతో పాటు మసకబారేది కాదని అన్నారు. నిక్కీ చాలా బాధ్యతగల వ్యక్తి అని, తన పట్ల ఆమెకు స్పష్టమైన అవగాహన ఉంటుందని చెప్పారు. అదే సమయంలో ఆమె సరదాగా ఉండే వ్యక్తి అని, మంచి ట్రావెల్ కంపానియన్ అని, తమ ఇద్దరి మధ్య ఒక భాగస్వామి కంటే ఒక స్నేహితుడితో ఉన్న భావన కలుగుతుందని ఆది అన్నారు. తాను, నిక్కీ విడాకులు తీసుకుంటున్నారని వచ్చిన వార్తలపై ఆది తీవ్రంగా స్పందించారు. ఈ వార్త చూడగానే తనకు షాకింగ్‌గా అనిపించిందని, సంబంధమే లేకుండా ఇలాంటి వార్తలు ఎలా రాశారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, సినీ రంగంలో ఉన్నవారు చిన్న విషయాలకు సున్నితంగా ఉండరని, మరింత దృఢంగా మారుతారని ఆది వివరించారు. ప్రతిరోజూ తిరస్కరణలను, 250 మంది వ్యక్తులతో పని చేసేటప్పుడు ఎదురయ్యే విభిన్న పరిస్థితులను ఎదుర్కొంటామని చెప్పారు. అలాంటి వార్తలు వచ్చినప్పుడు కొద్దిసేపు బాధ అనిపించినా, దానిని పట్టించుకోవద్దని నిర్ణయించుకుంటానని అన్నారు. తాము సీరియస్‌గా తీసుకోని వారిని మనం ఎందుకు సీరియస్‌గా తీసుకోవాలి అని ప్రశ్నిస్తూ, ఇలాంటి పుకార్లను నివారించడమే మంచిదని సూచించారు. సినిమా రివ్యూలను మాత్రం తాను అంగీకరిస్తానని, వాటి నుంచి నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

# సెంచరీలతో చెలరేగిన కోహ్లీ, గిల్.. తొలి వన్డేలో భారత్ ఘన విజయం..

వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత వెస్టిండీస్ 50 ఓవర్లలో 295 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో భారత జట్టు 41.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 300 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించింది. వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో భారత క్రికెట్ జట్టు అదరగొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. దీంతో భారత్ ముందు 296 పరుగుల విజయ లక్ష్యం నిలిచింది. ఛేదనలో టీమిండియా ఆరంభం నుంచి లక్ష్యంపై దృష్టి పెట్టింది. వికెట్లు కాపాడుకుంటూ పరుగుల వేగాన్ని కొనసాగించిన భారత బ్యాటర్లు స్కోరును వేగంగా పెంచారు. చివరకు 41.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 300 పరుగులు సాధించారు. ఫలితంగా భారత్ 8 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. వెస్టిండీస్ నిర్దేశించిన 295 పరుగుల స్కోరును భారత్ మరో 8.2 ఓవర్లు మిగిలి ఉండగానే అధిగమించడం ఈ మ్యాచ్‌లో కీలక అంశంగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్ల కోటాను పూర్తిగా వినియోగించుకుంది. స్కోర్‌బోర్డుపై 295/7 నమోదు చేసింది. భారత బౌలర్లు ఏడు వికెట్లు పడగొట్టినా, ప్రత్యర్థి జట్టు 296 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. భారత్ ఇన్నింగ్స్‌లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపించింది. 296 పరుగుల లక్ష్యాన్ని చేరేందుకు 42 ఓవర్లకు కూడా వెళ్లాల్సిన అవసరం రాలేదు. 41.4 ఓవర్ల వద్దే టీమిండియా 300 పరుగుల మార్కును అందుకుంది. రెండు వికెట్లు మాత్రమే కోల్పోవడం ద్వారా ఛేదనలో భారత బ్యాటింగ్ స్థిరత్వం స్పష్టమైంది. 42వ ఓవర్‌లోని మూడో, నాలుగో బంతులకు విరాట్ కోహ్లీ వరుసగా రెండు సిక్సర్లు బాది భారత్‌కు విజయాన్ని అందించాడు. 296 పరుగుల లక్ష్యాన్ని 50 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి, భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. కోహ్లీ 130 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, రుతురాజ్ గైక్వాడ్ 12 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ విజయంతో కోహ్లీ తన 86వ అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేసుకోవడంతో పాటు, వన్డేలలో 15,000 పరుగులు చేసిన ప్రపంచంలోని రెండవ



బ్యాట్స్‌మన్‌గా కూడా నిలిచాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 108 బంతుల్లో 110 పరుగులు చేసి తన 10వ వన్డే సెంచరీని నమోదు చేశాడు. గిల్ 13 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు. తొలి వన్డేలో 8 వికెట్ల విజయం భారత్‌కు సిరీస్ ఆరంభాన్ని విజయవంతంగా మార్చింది. వెస్టిండీస్ 50 ఓవర్లలో 295/7తో పోరాడే స్కోరు నమోదు చేసినా, భారత బ్యాటింగ్ యూనిట్ లక్ష్యాన్ని వేగంగా అధిగమించింది. 300/2తో ఇన్నింగ్స్ ముగించడంతో మ్యాచ్ ఫలితం స్పష్టమైంది.

# టీమిండియా క్రికెట్ హిస్టరీలోనే సరికొత్త చరిత్ర..



### కోహ్లీ, సచిన్ రికార్డులు బ్రేక్ చేసిన శుభ్మన్ గిల్..!

వెస్టిండీస్‌తో తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్ మరోసారి రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. తన 10వ వన్డే సెంచరీని కేవలం 67 ఇన్నింగ్స్‌లోనే పూర్తి చేసి భారత బ్యాటర్లలో కొత్త బెంచ్‌మార్క్ నెలకొల్పాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలకంటే వేగంగా ఈ మైలురాయిని అందుకున్నాడు. వెస్టిండీస్‌తో తొలి వన్డేలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన బ్యాట్‌తో మరో ప్రత్యేక అధ్యాయాన్ని రాశాడు. గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో 96 బంతుల్లో సెంచరీ పూర్తి చేసి వన్డే కెరీర్‌లో 10వ శతకాన్ని నమోదు చేశాడు. క్లాసిక్ స్ట్రెయిట్ డ్రైవ్‌తో మూడు అంకెల స్కోరును అందుకున్నాడు. ఈ ఘనత కోసం గిల్‌కు 67 ఇన్నింగ్స్ మాత్రమే అవసరమయ్యాయి. దీంతో 10 వన్డే సెంచరీలు వేగంగా సాధించిన ఆటగాళ్ల ప్రపంచ జాబితాలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు క్వింటన్ డి కాక్, హషీమ్ ఆమ్లా తరువాతి స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ బ్యాటర్ ఫఖర్ జమాన్ కూడా 67 ఇన్నింగ్స్‌లోనే ఈ మార్క్ అందుకున్నాడు. గిల్‌ది కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు. భారత బ్యాటర్లను పోలిస్తే ఈ వేగం ప్రత్యేకంగా కనిపిస్తోంది. విరాట్ కోహ్లీ తన 10వ వన్డే శతకాన్ని 80 ఇన్నింగ్స్‌లో సాధించాడు. సచిన్ టెండూల్కర్‌కు అదే మైలురాయి చేరేందుకు 131 ఇన్నింగ్స్ అవసరమయ్యాయి. శిఖర్ ధావన్ 77 ఇన్నింగ్స్‌లో 10వ వన్డే సెంచరీ చేశాడు. ఇలా చూస్తే గిల్ 67 ఇన్నింగ్స్‌తో భారత బ్యాటర్లలో అత్యంత వేగంగా 10 వన్డే సెంచరీలు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. కోహ్లీ కంటే 13 ఇన్నింగ్స్ ముందుగానే ఈ ఘనత అందుకున్నాడు. ధావన్ రికార్డును కూడా 10 ఇన్నింగ్స్ తేడాతో అధిగమించాడు. సచిన్‌తో పోలిస్తే తేడా మరింత ఎక్కువగా ఉంది. ప్రపంచ స్థాయిలో గిల్ ఈ ఘనతలో క్వింటన్ డి కాక్, హషీమ్ ఆమ్లా తరువాతి స్థానంలో ఉన్నాడు. డి కాక్ 55 ఇన్నింగ్స్‌లో, ఆమ్లా 57 ఇన్నింగ్స్‌లో 10వ వన్డే సెంచరీలు పూర్తి చేశారు. ఫఖర్ జమాన్‌తో గిల్ 67 ఇన్నింగ్స్ రికార్డును పంచుకున్నాడు. గిల్ సెంచరీకి మరో ప్రత్యేకత కూడా ఉంది. 96 బంతుల్లో శతకం పూర్తి చేయడం ద్వారా కీలక దశలో తన బ్యాటింగ్ సామర్థ్యాన్ని మరోసారి చూపించాడు. వన్డేల్లో తక్కువ సమయంలో ఎక్కువ సెంచరీలు సాధించే భారత బ్యాటర్ల జాబితాలో ఇప్పుడు అతడి పేరు అగ్రస్థానంలో నిలిచింది. ఈ మైలురాయి గిల్ కెరీర్‌లో మరో ముఖ్యమైన రికార్డుగా నమోదైంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com